



www.suryaa.com cinema@suryaa.com

సినిమా ప్రత్యేక అనుబంధం

సూర్య చిత్ర

ENTERTAINMENT UNLIMITED

శుక్రవారం 22 డిసెంబర్ 2023



# 2023 టాలీవుడ్ మూవీస్ ఇయర్లీ రౌండప్



# 2023 టాలీవుడ్ మూవీస్ ఇయర్లీ రౌండప్

## 2023లో టాలీవుడ్లో విడుదలైన రీమేక్ సినిమాలు అంచనాలను అందుకోలేకపోయాయి



స్టార్ హీరోలు చేసిన రీమేక్లు సైతం థియేటర్లలో చతికిలపడ్డాయి. రీమేక్ వెంచర్స్ ఈ ఏడాది టాలీవుడ్కి అస్సలు కలిసి రాలేదని చెప్పాలి.

ఈ ఏడాది విడులైన పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సినిమా బ్రో సక్సెస్ కాలేకపోయింది. సముద్రఖని దర్శకత్వంలో తమిళంలో వచ్చిన వినోదాయ సిత్తం అక్కడి ప్రేక్షకుల్ని ఎంతగానో మెప్పించింది. దర్శకుడు సముద్రఖని కాలం పాత్రలో కనిపించారు. ఇదే సినిమాని తెలుగులో పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించింది. అయితే అసలు కథకు త్రివిక్రమ్ మార్పులు చేసారంటూ విమర్శలు వచ్చాయి. అందుకే అనుకున్నట్లుగా రాలేదని చర్చ జరిగింది. జస్ట్ 20 రోజుల్లో హడావిడిగా పూర్తి చేసిన బ్రో సినిమా పెద్దగా ఆడియన్స్కి కనెక్ట్ కాలేకపోయింది. పవన్ అభిమానులను తీవ్ర నిరాశపరిచింది.

మాస్ మహరాజా రవితేజ నటించిన రావణాసుర కూడా జనాలకు రీచ్ కాలేకపోయింది. బెంగాలీ థ్రిల్లర్ విన్సీ డా కి రీమేక్గా ఈ సినిమాని తీసారు. అయితే ఒరిజినల్ సినిమాలోని మెయిన్ పాయింట్ మాత్రమే తీసుకుని మిగిలిన స్టోరీ అంతా రెగ్యులర్ కమర్షియల్ ఫార్మేట్లో మార్చేసారు. దీంతో కథ, కథనం పూర్తిగా దెబ్బతిన్నాయి. మరీ ముఖ్యంగా రవితేజ వంటి స్టార్తో తీస్తున్న సినిమాగా ఈ సినిమా ట్రీట్మెంట్ లేదని చెప్పాలి.



మెగాస్టార్ చిరంజీవి-మెహర్ రమేష్ కాంబినేషన్లో వచ్చిన భోళా శంకర్ అభిమానులను నిరాశపరిచింది. ఈ సినిమా 2015 లో వచ్చిన తమిళ సినిమా వేదాళంకి రీమేక్. ఈ సినిమా వచ్చి పదేళ్లు అవుతోంది. స్క్రిప్ట్ పాతదే అయినా దానికి అదనపు హంగులు చేర్చడంలో మెహర్ రమేష్ విఫలమయ్యారని చెప్పాలి. అసలు వేదాళంని రీమేక్ చేయవద్దని చాలామంది సలహా ఇచ్చారట. ఏది ఏమైనా అంచనాలు అందుకోవడంలో మాత్రం పూర్తిగా విఫలమైందని చెప్పాలి.

మరాఠిలో సూపర్ హిట్ అయిన నట సామ్రాట్ సినిమాను తెలుగులో రంగమార్తండ; పేరుతో రీమేక్ చేశారు దర్శకుడు కృష్ణవంశీ. కమర్షియల్గా అంతగా పేరు తెచ్చుకోలేకపోయినా పాజిటివ్ రివ్యూలతో కాస్త ఫర్వాలేదనిపించింది. మొత్తానికి 2023 భారీ ఎక్స్పెక్టేషన్స్తో రీమేక్స్ చేసిన టాలీవుడ్ భారీ నష్టాలను చవి చూసింది. 2023 అనుభవాలను దృష్టిలో పెట్టుకుని టాలీవుడ్ డైరెక్టర్స్ రీమేక్స్ను కాస్త జాగ్రత్త పడాల్సిందే.

## 2023లో పెద్ద విజయాన్ని సాధించిన చిన్న సినిమాలు

2023 : ప్రతి ఏడాది థియేటర్స్ లో ఎన్నో సినిమాలు రిలీజ్ అవుతుంటాయి. వాటిలో కొన్ని భారీ విజయాలు అందుకుంటే.. మరికొన్ని బాక్సాఫీస్ వద్ద బోల్తా పడుతుంటాయి. అయితే ఈ ఏడాది కొన్ని చిన్న సినిమాలు మాత్రం ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చి పెద్ద విజయాన్ని సాధించాయి. ఈ జాబితాలో టాప్-5 సినిమాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.



2023లో చిన్న సినిమా వచ్చి పెద్ద విజయం సాధించిన చిత్రం బేబీ. ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య ఇందులో ప్రధాన పాత్రలను పోషించగా.. సాయి రాజేష్ నీలం దర్శకుడిగా వ్యవహరించాడు. రూ. 10 కోట్ల బడ్జెట్ తో నిర్మితమైన ఈ ట్రైయాంగిల్ లవ్ స్టోరీ.. 2023 జూలై 14న విడుదలై భారీ హిట్ కొట్టింది. బాక్సాఫీస్ వద్ద రూ. 43 కోట్ల రేంజ్ లో వసూళ్లను సాధించింది.(2023 )


ప్రేక్షకులతో పాటు సినీ తారల ప్రశంసలు కూడా అందుకున్న బలగం మూవీ కూడా ఈ ఏడాది ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చిన చిన్న సినిమానే. వేణు ఎల్దండి దర్శకుడిగా పరిచయమవుతూ తెరకెక్కించిన కుటుంబ కథా చిత్రమిది. ప్రియదర్శి, కావ్య కళ్యాణ్ రామ్ ఇందులో జంటగా నటించారు. 2023 మార్చి 3న రిలీజ్ అయిన బలగంను కేవలం ఒక కోటి రూపాయిలతో నిర్మించగా.. ఫుల్ రన్లో రూ. 12.5 కోట్ల రేంజ్ లో వసూళ్లను సొంతం చేసుకుంది.

రీసెంట్ గా టైమ్లో భారీ హిట్ అయిన మరో చిన్న సినిమా మ్యాడ్. కల్యాణ్ శంకర్ డైరెక్ట్ చేసిన ఈ అవుడ్ అండ్ అవుడ్ ఎంటర్టైనర్ లో నితిన్ రామ్, నార్నె నితిన్, సంగీత్ శోభన్ హీరోలుగా యాక్ట్ చేశారు. 2023 అక్టోబరు 6న రిలీజ్ అయిన ఈ చిత్రం మంచి విజయాన్ని సాధించింది. ముఖ్యంగా యూత్ కు మ్యాడ్ పిచ్చ పిచ్చగా నచ్చేసింది. ఇక ఈ మూవీ బడ్జెట్ కేవలం రూ. 2.5 కోట్లే కాగా.. బాక్సాఫీస్ వద్ద మాత్రం మాడ్ రూ. 9 కోట్లకు పైగా వసూళ్లను అందుకుంది.()

: హీరో శ్రీవిష్ణుకు కంబ్యాక్ మూవీ ఇది. చాలా కాలం నుంచి సరైన హిట్ లేక సతమతం అవుతున్న శ్రీవిష్ణు.. ఈ ఏడాది సామజవరగమనతో సక్సెస్ ట్రాక్ ఎక్కాడు. రామ్ అబ్బరాజు దర్శకత్వంలో వచ్చిన కామెడీ ఎంటర్టైనర్ ఇది. రెబా మోనికా జాన్ ఇందులో హీరోయిన్ గా నటించింది. 2023 జూన్ 29న రిలీజ్ అయిన ఈ చిన్న సినిమా.. థియేటర్స్ లో రూ.15 కోట్ల వరకు కలెక్షన్లను వసూల్ చేసి పెద్ద విజయాన్నే అందుకుంది.

కార్తికేయ, నేహా శెట్టి జంటగా నటించిన లవ్ అండ్ కామెడీ ఎంటర్టైనర్ బెదురులంక 2012. క్లాక్స్ ఈ మూవీని డైరెక్ట్ చేయగా.. లౌక్య ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్పై రవీంద్ర బెనర్జీ ముప్పనేని నిర్మించారు. 2023 ఆగష్టు 25న అంచనాలు లేకుండా రిలీజ్ అయిన బెదురులంక 2012 సూపర్ హిట్ అయింది. నాలుగున్నర కోట్ల బడ్జెట్తో రూపుదిద్దుకున్న ఈ చిత్రం ఫుల్ రన్ లో రూ. 9 కోట్ల రేంజ్ లో కలెక్షన్స్ ను రాబట్టింది.

సినిమా హీరోలకు 2022 బాగానే కలిసొచ్చిందని చెప్పాలి. పోయినేడాది చాలామంది హీరోలు మంచి హిట్లు అందుకున్నారు. అదే ఊపుని 2023లో కంటిన్యూ చేయబోతున్నారు. ఈ ఏడాది మన హీరోలు ఏయే సినిమాలతో రాబోతున్నారో ఓసారి చూద్దాం. మన టాప్ హీరోలందరికీ రాబోయే రెండు మూడేళ్ల షెడ్యూల్స్ ముందే రెడీ అయిపోయాయి. వరుస లైనప్తో హీరోలు బిజీగా ఉన్నారు. 2023లో ఎవరు, ఎవరితో సినిమా చేయాలన్నది ముందే డిసైడ్ అయింది. కొందరు హీరోలైతే ఇదివరకెప్పుడూ లేనంత బిజీగా ఉండబోతున్నారు. ఈ కొత్త ఏడాదిలో ముందుగా బోణీ కొట్టేది మెగాస్టార్ చిరంజీవి. ఈ సంక్రాంతికి 'వాల్తేరు వీరయ్య' వస్తోంది. దీంతోపాటు ఇదే ఏడాది 'భోళా శంకర్' కూడా రిలీజ్ అవుతోంది. మారుతి, వెంకీ కుడుముల కథలకు చిరు ఓకే చెప్పారని టాక్. ఆ సినిమాల అప్డేట్ ఎప్పుడొస్తుందో చూడాలి మరి. అలాగే 2021లో 'అఖండ' తర్వాత బాలయ్య 2022లో గ్యాప్ తీసుకున్నాడు. అన్స్టాపబుల్ షోతో బిజీగా ఉన్న బాలయ్య ఈ ఏడాది 'వీరసింహారెడ్డి'గా రాబోతున్నాడు. దీంతోపాటు అనిల్ రావిపూడి సినిమా కూడా ఇదే ఏడాది రిలీజయ్యే అవకాశం కనిపిస్తుంది. అలాగే ఈ ఏడాది బాలయ్య బిగ్బాస్ షోని కూడా హోస్ట్ చేస్తారని వార్తలొస్తున్నాయి. గతేడాది 'ఎఫ్3'తో అలరించిన వెంకటేష్.. 'ఓరి దేవుడా'లో గెస్ట్ రోల్లో కనిపించారు. అయితే 2023లో వెంకీ 75వ మూవీ సెట్స్పైకి వెళ్లబోతోంది. శైలేశ్ కొలను దర్శకత్వంలో రాబోతున్న సినిమా ఈ ఏడాదే రిలీజ్ అవ్వబోతుంది. అలాగే త్రినాథరావు నక్కిన, తరుణ్ భాస్కర్ కూడా వెంకీ కోసం కథలు సిద్ధం చేశారు. వాటికి సంబంధించిన అప్డేట్




కూడా ఈ ఏడాది రాబోతోంది. ఇకపోతే 2023లో నాగార్జున వందో సినిమా పట్టాలెక్కబోతోంది. మోహన్ రాజా ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తారు. ఇందులో అఖిల్ కూడా కనిపించబోతున్నాడని టాక్. - రవితేజ ఈగల్ ట్రయిలర్ రిలీజ్ 'ఆర్ఆర్ఆర్'తో వరల్డ్ వైడ్గా పాపులర్ అయిన ఎన్టీఆర్, రామ్ చరణ్లు 2023లో ఫుల్ బిజీ. ఎన్టీఆర్- కొరటాల కాంబినేషన్లో వస్తున్న చిత్రం ఈ ఏడాది వచ్చే సూచనలు లేవు. కానీ, రామ్ చరణ్, శంకర్ సినిమా మాత్రం ఈ ఏడాది కచ్చితంగా రిలీజ్ అవుతుంది. ఆ తర్వాత బుచ్చిబాబు సినిమా పట్టాలెక్కొచ్చు. అలాగే ఈ ఏడాది మహేశ్బాబు చేతిలో రెండు సినిమాలున్నాయి. త్రివిక్రమ్,

మిగతా 3వ పేజీలో...

సూర్య చిత్ర


రాజమౌళిలతో ఆయన సినిమాలు చేయాలి. అయితే.. ఈ ఏడాది మొత్తం త్రివిక్రమ్ చిత్రానికే కేటాయించే అవకాశం ఉంది. 2024లో రాజమౌళి సినిమా మొదలవుతుంది. రామ్ చరణ్ సినిమా సాంగ్ రిలీజ్ ఎప్పుడు? ఇకపోతే ఈ ఏడాది ప్రభాస్ నుంచి రెండు సినిమాలు రాబోతున్నాయి. రెండేళ్ల నుంచీ బిజీగా ఉన్న ప్రభాస్ 2023లో గ్రాండ్ ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. 'సలార్', 'ఆదిపురుష్' సినిమాలు ఈ ఏడాది రిలీజ్ అవ్వనున్నాయి. ఆ తర్వాత 'రాజాడీలక్స్', 'ప్రాజెక్ట్ కె', 'స్పిరిట్' సినిమాల షూటింగ్లు మొదలవుతాయి. ఒకపక్క పాలిటిక్స్లో బిజీగా ఉన్నా.. షూటింగ్స్ మాత్రం అనుకున్న టైంకు కంప్లీట్ చేస్తున్నాడు పవన్ కల్యాణ్. ఈ ఏడాది 'హరి హర వీరమల్లు'తో పవన్ మన ముందుకి రాబోతున్నాడు. తర్వాత హరీశ్ శంకర్ సినిమా త్వరలోనే పట్టాలెక్కుతుంది. సుజిత్, సముద్రఖని కథలకూ ఓకే చెప్పిన పవన్ వాటిని ఎప్పుడు పట్టాలెక్కిస్తాడో చూడాలి. 2022లో అల్లు అర్జున్ నుంచి ఒక్క సినిమా కూడా రాలేదు. ఇండియాలోనే మోస్ట్ అవెయిటెడ్ మూవీగా ఉన్న 'పుష్ప 2' షూటింగ్ ఇప్పటికే మొదలైంది. మరి ఈ ఏడాది రిలీజ్ అవుతుందా? లేదా? అనేది మాత్రం తెలియాల్సి ఉంది. రవితేజ ఈగల్ ట్రయిలర్ రిలీజ్ రవితేజ ఈగల్ ట్రయిలర్ రిలీజ్ రామ్ చరణ్ సినిమా సాంగ్ రిలీజ్ ఎప్పుడు? రామ్ చరణ్ సినిమా సాంగ్ రిలీజ్ ఎప్పుడు? ఏపీ సర్కార్ పై ప్రభాస్ ఫ్యాన్స్ ఆగ్రహం ఏపీ సర్కార్ పై ప్రభాస్ ఫ్యాన్స్ ఆగ్రహం మరో క్రేజీ ప్రాజెక్టులో సుహాస్ మరో క్రేజీ ప్రాజెక్టులో సుహాస్ పూర్తికాక పోయినా విడుదల కావాల్సిందే! పూర్తికాక పోయినా విడుదల కావాల్సిందే! - హను-మాన్ ట్రయిలర్ ఎలా ఉందంటే..! - హను-మాన్ ట్రయిలర్ ఎలా ఉందంటే.. డెవిల్ నుంచి ఓ మంచి పాట్ర్యా డెవిల్ నుంచి ఓ మంచి పాట రేపే ఈగల్ ట్రయిలర్ రేపే ఈగల్ ట్రయిలర్ వాలంటైన్ వచ్చేశాడు వాలంటైన్ వచ్చేశాడు నిహారిక అల్ట్రా గ్లామరస్ లుక్ నిహారిక అల్ట్రా గ్లామరస్ లుక్ ఈ వారం ఓటీటీ విడుదలలు: 4 తెలుగు సినిమాలు, మరెన్నో షోలు! ఈ వారం ఓటీటీ విడుదలలు: 4 తెలుగు సినిమాలు, మరెన్నో షోలు! రాష్ట్రపతి నిలయంలో శిల్ప ఉద్యానవనం ప్రారంభం ఇలా పడుకుంటే నొప్పులు ఉండవు! రేవంత్ రెడ్డి వర్సెస్ అక్బరుద్దీన్.. అసెంబ్లీలో మాటల తూటాలు సీఎం రేవంత్ రెడ్డికి 5వ తరగతి విద్యార్థిని లేఖ.. ఏం రాసిందంటే..? డంకీ మూవీ రివ్యూ2.5/5 జగన్ ఆరున్నర లక్షల ఉద్యోగాలు ఇచ్చింది కనపడటం లేదా..?









వలంటీర్లకు గుడ్ న్యూస్ చెప్పిన ఏపీ ప్రభుత్వం.. అమెజాన్ ఇయర్ ఎండింగ్ సేల్.. ఈ ఫోన్లపై మంచి డీల్స్! అసెంబ్లీలో నల్గొండ పగ.. - జగదీశ్రెడ్డి వర్సెస్ కోమటిరెడ్డి బ్రదర్స్ ఆ మూడు అంశాలపై జ్యుడీషియల్ ఎంక్వైరీ.. - సీఎం రేవంత్ సంచలన నిర్ణయం తెలుగు సినిమాలు, మరెన్నో షోలు! తెలంగాణలో భారీగా ఐపీఎస్ల బదిలీ.. అంజనీకుమార్కు షాక్ అప్పుల పేరుతో తెలంగాణ పరువు తీయొద్దు - అక్బరుద్దీన్ రవితేజ ఈగల్ ట్రయిలర్ రిలీజ్ దళితబంధుపై కీలక నిర్ణయం..!

ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకాదరణ పొందుతూ ఓటీటీ రంగంలో అగ్రస్థానంలో ఉన్న ప్రముఖ ఓటీటీ నెట్ఫ్లిక్స్ కో - సీఈవో టెడ్ సరాండోస్ మూడు రోజులుగా హైదరాబాద్లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. హైదరాబాద్లో దిగిన ఆయన మొదట చిరంజీవి ఇంటికి వెళ్లారు. అక్కడ రామ్చరణ్, శోభుయార్లగడ్డ, విక్కీలతో భేటీ అయ్యారు. అంతేకాదు టాలీవుడ్ స్టార్ హీరోలు వెంకటేశ్ , మహేశ్ , ప్రభాస్, అల్లు అర్జున్ , ఎన్టీఆర్, కల్యాణ్రామ్, రానా, నాగచైతన్య, సాయిధరమ్ తేజ్, వైష్ణవ్ తేజ్, దుల్కర్, దర్శకులు త్రివిక్రమ్, రాజమౌళి, సుకుమార్, కొరటాల శివ, నాగ అశ్విన్, నిర్మాతలు డి.సురేశ్ బాబు, ప్రియాంక దత్ , స్వప్నా దత్ తదితరులను ఆయా సినిమా సెట్స్లో కలిసి సందడి చేశారు. వారితో కాసేపు ముచ్చటించారు. దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నారు.

అయితే టాలీవుడ్లో రెండజులుగా ఇదే చర్చ నడుస్తోంది. ఉన్నట్టుండి నెట్ఫ్లిక్స్ సీఈఓ టాలీవుడ్ ప్రముఖులను కలవడం వెనకున్న కథ ఏంటి? అని చర్చలు మొదలయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా తెలుగు సినిమా స్థాయి పెరిగిన నేపథ్యంలో టాలీవుడ్ స్టార్ హీరోలు, దర్శకనిర్మాతలతో నెట్ఫ్లిక్స్ ఏమైనా ప్రాజెక్టు ప్లాన చేసిందా? లేదంటే నిర్మాణ భాగస్వామ్యం ప్లాన చేశారా అన్న కోణంలో టాక్ వినిపిస్తోంది.






సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 22 డిసెంబర్ 2023

(బిగ్‌బాస్ షో... అప్‌డేట్స్)

# జీరో నుంచి హీరోగా ఎదిగిన రైతు బిడ్డ...!


బిగ్ బాస్ సీజన్ 7 విన్నర్‌గా పల్లవి ప్రశాంత్ ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలిచాడు. ఇంతకీ అసలు పల్లవి ప్రశాంత్ ఎవరు. అతను బిగ్‌బాస్‌లోకి ఎలా వచ్చాడు. బిగ్ బాస్‌కి ముందు పల్లవి ప్రశాంత్ ఏం చేశాడు. ప్రశాంత్‌కి ముందు పల్లవి అనే పేరు ఎందుకు ఉంది. ఇలాంటి ఎన్నో డౌట్లకు సమాధానం కావాలని చాలామంది అనుకుంటున్నారు. ఇంతకీ అసలు పల్లవి ప్రశాంత్ బయోగ్రఫీ ఏంటో ఇప్పుడు చూద్దాం. పల్లవి ప్రశాంత్ సిద్దిపేట జిల్లా గజ్వేల్ జిల్లాలోని కొల్గూరులో నివసిస్తున్నాడు. తండ్రి సత్తయ్య ఒక రైతు. డిగ్రీ వరకు చదివిన పల్లవి ప్రశాంత్‌కి చిన్నప్పటి నుంచి కల్చరల్ యాక్టివిటీస్ అంటే ఇష్టం ఉండటం వల్ల ఫ్రెండ్స్‌తో కలిసి ఒక యూట్యూబ్ ఛానెల్ స్టార్ట్ చేసి అందులో ఫోక్స్ సాంగ్స్ పాడుతూ వచ్చారు. అయితే కొన్ని కారణాల వల్ల ఫ్రెండ్స్ మధ్య గొడవలు రావడంతో మళ్లీ లైఫ్ లో ఏం చేయాలి అన్న ఆలోచన వచ్చింది. యువహీరో 34 ఎక్స్ప్రెషన్స్ ఒకానొక దశలో సూసైడ్ చేసుకుందామని కూడా అనుకున్నాడట పల్లవి ప్రశాంత్. ఇదే విషయం తన తండ్రితో చెబితే నువ్వు ఏదో ఒకటి చెయ్యి బిడ్డా నా సపోర్ట్ ఉంటుందని చెప్పారట. అయితే ఆ టైంలోనే బిగ్ బాస్‌కి వెళ్లాలన్న ఆలోచన వచ్చింది. అయితే బిగ్ బాస్‌కి కామన్ మ్యాన్ కేటగిరిలో గత రెండు సీజన్లలో ట్రై చేశాడు పల్లవి ప్రశాంత్. అన్నపూర్ణ స్టూడియో గేటు దగ్గర సరిగా తిని తినక ఉన్న రోజులు కూడా ఉన్నాయట. తండ్రి దగ్గర కేవలం 500 రూపాయలు మాత్రమే తీసుకుని హైదరాబాద్ వచ్చిన పల్లవి ప్రశాంత్ ఈరోజు అదే బిగ్ బాస్ విన్నర్ గా మారి ప్రైజ్ మనీ, బోలెడన్నీ సర్‌ప్రైజ్‌లు కూడా అందుకున్నాడు. బిగ్ బాస్‌కి వెళ్తానని తన ఫ్రెండ్స్‌కి చెబితే వాళ్లు నువ్వా బిగ్ బాస్‌కి వెళ్లడమా అని ప్రశాంత్‌ని హేళన చేశారట. అలా జీవితంలో బిగ్ బాస్‌కి వెళ్లడమే జీవిత లక్ష్యంగా పెట్టుకున్న పల్లవి ప్రశాంత్ ఫైనల్‌గా సీజన్7 ఆడిషన్స్‌కి రావడం అక్కడ సెలెక్ట్ అయ్యి ఫైనల్ విజేతగా నిలవడం తెలిసిందే. చిన్నోడు.. తేజ కౌంటర్ బిగ్ బాస్ కి రాకముందు తన యూట్యూబ్ ఛానెల్ ద్వారా రైతు బిడ్డగా తన పొలంలో పనుల గురించి రైతుల లైఫ్ స్టైల్ గురించి పల్లవి ప్రశాంత్ వీడియోస్ చేసేవాడు. అయితే ఆ టైం లోనే రైతు బిడ్డ పల్లవి ప్రశాంత్ బిగ్ బాస్‌కి వెళ్లాలని అనుకుంటున్నాడని దానికి మీ సపోర్ట్ కావాలని తన ఫాలోవర్స్‌ని అడిగాడు. హౌస్ లోకి రాకముందే బిగ్‌బాస్‌కి పల్లవి ప్రశాంత్ వెళ్తే సపోర్ట్ చేయాలన్న ఆలోచన వారికి కలిగేలా చేశాడు. ఇక ప్రశాంత్ పేరు ముందు ఉన్న ఆ పల్లవి ఎవరు అంటే. ప్రశాంత్ తండ్రి సత్తయ్య మహాబలిపురంలో పల్లవులు కట్టించిన గుడికి వెళ్లి కొడుకు వుడితే ఆ పేరు పెట్టుకుంటానని మొక్కుకున్నాడట. అలా పల్లవి రాజు అని ముందు పేరు పెట్టి ఆ తర్వాత పల్లవి ప్రశాంత్ అని మార్చారట. బిగ్ బాస్ హౌస్‌లో పల్లవి ప్రశాంత్ ఆటకి మరో కంటెస్టెంట్ శివాజి సపోర్ట్ అతన్ని గెలువు బాట పట్టేలా చేసింది. శివాజి లేకపోతే పల్లవి ప్రశాంత్ టైటిల్ విన్నర్ అవ్వడం అంత ఈజీ అయ్యుండేది కాదు. శివాజి, యావర్, ప్రశాంత్ ముగ్గురు స్పై బ్యాచ్‌గా నిలిచి స్టార్ మా బ్యాచ్ ని టార్గెట్ చేశారు. సీజన్ 7 టాప్ 5 లో శివాజి, పల్లవి ప్రశాంత్, యావర్ నిలవగా స్టార్ మా బ్యాచ్ నుంచి అమర్, ప్రియాంకా నిలిచారు. ఇక ఫైనల్ గా పల్లవి ప్రశాంత్ టైటిల్ విన్నర్ కాగా అమర్ దీప్ రన్నరప్ గా నిలిచాడు.





# బిగ్‌బాస్ యాజమాన్యం, నాగార్జునపై మీ ప్రతాపం చూపండి

ఆరు సక్సెస్ ఫుల్ సీజన్లను పూర్తి చేసుకున్న బిగ్ బాస్ రీసెంట్ గా 7వ సీజన్‌ని పూర్తి చేసుకుంది. అయితే ఏడు సీజన్లలో ఎప్పుడు జరగని సంఘటన ఈ సీజన్ కి జరిగాయి. ఈ సీజన్ టైటిల్ విజేత ప్రకటించిన తర్వాత అమర్ దీప్ ఫ్యాన్స్ వర్సెస్ పల్లవి ప్రశాంత్ ఫ్యాన్స్ మధ్య గొడవ జరిగింది. ఇక పల్లవి ప్రశాంత్ అభిమానులు అమర్ దీప్ కారు అద్దాలు పగలగొట్టారు. అంతేకాదు రెండు ఆర్టీసీ బస్సు అద్దాలు, ఒక పోలీస్ వెహికల్ అద్దాలు పగలగొట్టారని తెలుస్తుంది. యువహీరో 34 ఎక్స్ప్రెషన్స్ దీనిపై ఇప్పటికే పలువురు ప్రముఖులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ ఎండి సజ్జనార్ అయితే గొడవ చేసింది ఎవరైనా సరే వారిని శిక్షిస్తామని అన్నారు. ఓ పక్క పోలీసులు కూడా పల్లవి ప్రశాంత్ పై కేసు నమోదు చేశారు. ఈ విషయంపై సీపీఐ నారాయణ కూడా ఫైర్ అయ్యారు. అంతకుముందు బిగ్ బాస్ మీద ఫైర్ అవుతూ మాట్లాడిన నారాయణ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. బిగ్ బాస్ షో బయట ఆర్టీసీ బస్సులు పగలకొట్టారని సజ్జనార్ కేసులు పెడతా అన్నారు. బిగ్ బాస్ షో అనేది అరాచకం. నేను ఇంతకుముందు నుంచే చెబుతున్నాను.. సజ్జనార్ కమీషనర్ గా ఉన్నప్పుడే బిగ్ బాస్ పై యాక్షన్ తీసుకోమని కంప్లైంట్ చేశాను. అప్పుడు ఆయన కోర్టుకు వెళ్లండని చెప్పారు. బిగ్ బాస్ మీద చర్యలు తీసుకునేందుకు కోర్టు, పోలీసులు భయపడ్డాయి. బిగ్ బాస్ లో అసాంఘిక, నీచాతి నీచమైన కార్యక్రమాలు జరుగుతున్నాయి. డబ్బులకు కక్రుత్తి పడి నాగార్జున ఈ షో చేస్తున్నారని అన్నారు. హీరో చిన్నోడు.. తేజ కౌంటర్ కొందరిని తీసుకెళ్లి ఒక హౌస్ లో పడేసి దాన్ని వ్యభిచారి కొంపలా చేసి దాన్ని చూసి ఎంజాయ్ చేస్తున్నారు. ఈసారి గ్రామీణ ప్రాంతాలను అట్రాక్ట్ చేసేందుకు రైతు బిడ్డ అని అతన్ని తీసుకొచ్చారు. పట్టణ ప్రాంతాల్లో వారు షోని పట్టించుకోకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో వారిని అట్రాక్ట్ చేసేందుకు అతన్ని గెలిపించారని అన్నారు నారాయణ. ఇదంతా బిగ్ బాస్ యాజమాన్యం చేస్తున్న నాటకమని.. దీన్ని వెంటనే బ్యాన్ చేయాలని కోరుతున్నా అన్నారు నారాయణ. ఆ విషయంలో మేకర్స్ రిస్క్ చేస్తున్నారా? అయితే ఇదివరకు సీజన్లు ఎలా ఉన్నా ఇలా ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేయాలని చూడటం మాత్రం కరెక్ట్ కాదని చెప్పొచ్చు. అయితే దీనిపై బిగ్ బాస్ టీం కానీ నాగార్జున కానీ ఇప్పటి వరకు స్పందించలేదు. మరి ఈ ఇష్యూపై నెక్స్ట్ ఏం జరుగుతుందో చూడాలి.



సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 22 డిసెంబర్ 2023

# ఈ వారం ఓటీటీ, థియేటర్ రిలీజ్‌లు




## ఓటీటీలన్నిటికీ ఒకటే రూల్

రూల్ ఈజ్ రూల్ .. రూల్ ఫర్ ఆల్! ఒకసారి కేంద్రం రాజముద్ర పడిన తర్వాత ఆ నియమం అన్ని ఓటీటీలకు వర్తిస్తుంది. అమెజాన్ ప్రైమ్.. డిస్నీ హాట్ స్టార్.. నెట్ ఫ్లిక్స్.. ఇలా అన్నిటికీ ఒకటే రూల్. సవరించిన నియమాల ప్రకారం కంటెంట్ ని పునః సమీక్షించుకుని దానిలోని అశ్లీలతను అసభ్యతను తొలగించాల్సి ఉంటుంది. సున్నితమైన అంశాలు మానవ ఉద్వేగాలను ప్రభావితం చేసే కంటెంట్ విషయంలో ఎడిటింగ్ తప్పనిసరి. ఈ విషయంలో సెన్సార్ షిప్ నియమాలు ఇప్పుడు కఠినంగా మారిన సంగతి తెలిసిందే. ఇదే.. అయితే చాలా ఓటీటీలు మారిన నియమనిబంధనలను పాటిస్తూ కంటెంట్ లో మార్పులు చేస్తుంటే ఇప్పటివరకూ నెట్ ఫ్లిక్స్ దీనిని అమలు చేయలేదు. ఈ కొత్త నియమానికి నిరసనగా సదరు సంస్థ ప్రతినిధులు సైలెంట్ గా ఉన్నారు. కానీ ఇకపై నెట్ ఫ్లిక్స్ లోను ఈ పప్పులేవీ ఉడకవని కేంద్ర మంత్రిత్వ శాఖ హుకుం జారీ చేసినట్టు చెబుతున్నారు. ఇకపై నెట్ ఫ్లిక్స్ తన కంటెంట్ ని ఇండియాలో, అలాగే ఇండియన్ డయాస్పోరా(విదేశాల్లోను)లో ఎక్కడైనా కచ్చితంగా సెన్సార్ షిప్ చేయాల్సి ఉంటుంది.

అశ్లీలత, అసభ్యత, సెన్సిటివ్ సన్నివేశాల విషయంలో ఎడిట్ ప్రక్రియ తప్పనిసరి చేయాల్సి ఉంది. నెట్ ఫ్లిక్స్ లో ఇప్పటివరకూ సెన్సార్ లేకుండానే ఒరిజినల్ సిరీస్ లు సినిమాలు ప్రసారం అవుతున్నాయి. కానీ ఇకపై అలా కుదరదని తెలుస్తోంది. ఇన్నాళ్లు ఓటీటీల ఆటలు సాగాయి. సృజనాత్మకత పేరుతో హద్దు మీరిన ఎక్స్ పోజింగ్ వేడెక్కించే సన్నివేశాలతో ఓటీటీ సినిమాలు సిరీస్ లు యువతరాన్ని ఆకర్షించాయి. నగ్నత్వం.. అసభ్యత.. ద్వంద్వార్థాలు .. శ్రుతిమించిన బోల్డ్ దృాఎశ్యాలు ఈ వేదికల్లో సర్వసాధారణమయ్యాయి. వెబ్ సినిమాలు .. సిరీస్‌లు డిజిటల్ వేదికలపైనా విశృాంఖలత పెట్రేగిందని సాంప్రదాయవాదులు విమర్శించారు. ఓటీటీలతో యువతరం చెడిపోతోందన్న విమర్శలు బలంగా ఉన్నాయి. అయితే దీనికి అడ్డుకట్ట వేసేందుకు కేంద్రం చాలా ప్రిపరేషన్ సాగించింది. ఇటీవల లు డిజిటల్ వార్తల్ని సమాచార – ప్రసార మంత్రిత్వ శాఖ పరిధిలోకి తెస్తూ జీవో విడుదల చేసింది. సెన్సార్ షిప్ పరిధిలోకి డిజిటల్ కంటెంట్ ని అడాప్ట్ చేసింది. ఇప్పుడు సమాచార ప్రసారాల శాఖ పరిధిలోకి డిజిటల్ కంటెంట్ చేరడం అన్నిటికీ చెక్ పెట్టేస్తున్నట్టే. ఓటీటీల విశృాఎంఖలతకు అడ్డు కట్ట వేసేందుకే ఈ ప్రయత్నం. కానీ నెట్ ఫ్లిక్స్ లో హద్దులు చెరిపేసే శృాఎంగార కంటెంట్ ని తొలగించేందుకు ఎడిట్ చేయడానికి సిద్ధంగా లేదని కూడా గుసగుసలు వినిపిస్తున్నాయి.




## ఎన్నెన్నో అద్భుతమైన చిత్రాలు అందుబాటులోకి




ఈ మధ్య కాలంలో చాలా మంది థియేటర్లకు వెళ్లి సినిమాలు చూడడం కంటే కూడా ఇంట్లోనే కూర్చొని ఫ్యామిలీతో ఓటీటీలోనే సినిమాలు చూసేస్తున్నారు. ముఖ్యంగా పెద్ద పెద్ద సినిమాలు, స్టార్ హీరోల చిత్రాలు అయితేనే ఎక్కువ మంది థియేటర్లకు వెళ్తున్నారు. అందులోనూ పాజిటివ్ టాక్ వస్తేనే సినిమాలు చూసేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. అయితే ఈ వారం ఇటు ఓటీటీలోనూ, అటు థియేటర్లలోనూ అద్భుతమైన చిత్రాలు సందడి చేయబోతున్నాయి. అయితే ఓటీటీలో విడుదల కాబోయే సినిమాలు, వెబ్ సిరీస్ లు ఏవో, థియేటర్ల వద్ద సందడిచేయబోయే పెద్ద చిత్రాలు ఏవో మనం ఇప్పుడు తెలుసుకుందాం. ఈ వారం థియేటర్లలో విడుదలయ్యే పెద్ద చిత్రాల్లో ముందు ఉండేది సలార్. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా.. స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబోలో రాబో తున్న ఈ సినిమా డిసెంబర్ 22వ తేదీన విడుదల కాబో తుంది. దేశవ్యాప్తంగా సినీ ప్రియులు అంతా ఈ చిత్రాన్ని చూసేందుకు తెగ ఆసక్తి కనబరుస్తున్నారు. తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాల, హిందీ భాషల్లో ఈ చిత్రం విడుదల కాబోతుండగా.. శ్రుతిహాసన్ హీరోయిన్‌గా కనిపిస్తోంది. అలాగే జగపతి బాబు, పృాఎథ్వీరాజ్ సుకుమార్ లు విలన్లుగా నటించబోతున్నారు.

అలాగే బాలీవుడ్ బాద్ షా షారుక్ ఖాన్ హీరోగా.. రాజ్ కుమార్ హిరాణీ దర్శకత్వంలో డంకీ అనే సినిమా రాబోతుంది. ఈ సినిమా డిసెంబర్ 21వ తేదీనే విడుదల కాబోతుంది. సలార్ కు ఒక్కరోజు ముందు రాబోతున్న ఈ చిత్రాన్ని జియో స్టూడియోస్, రెడ్ చిల్లీస్ ఎంటర్ టైన్ మెంట్స్, రాజ్ కుమార్ హిరాణి ఫిల్మ్స్ సంస్థలు ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. ఈ చిత్రం కోసం కూడా చాలా మంది ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇక ఇది మాత్రమే కాకుండా అక్వామెన్ అండ్ ద లాస్ట్ కింగ్ డమ్ అనే సినిమా కూడా డిసెంబర్ 22వ తేదీన ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. పార్ట్ 1లో లాగానే జాసన్ మోమోవా కథా నాయకుడిగా జేమ్స్ వాన్ దర్శకత్వంలోనే రాబోతుంది.

ఇక ఓటీటీలో విడుదల కాబోయే చిత్రాలివే..

నెట్ ఫ్లిక్స్ వేధికగా.. ది రోప్ కర్స్ అనే వెబ్ సిరీస్ డిసెంబర్ 17వ తేదీ నుంచి స్ట్రీమింగ్ అవుతోంది. మేస్ట్రో అనే హాలీవుడ్ సినిమా డిసెంబర్ 20వ తేదీ నుంచి అందుబాటులోకి రాబోతుంది. ఆదికేశవ కూడా డిసెంబర్ 22వ తేదీన ఓటీటీ వేధికగా విడుదల కాబోతుంది. ఆరోజే... టాప్ గన్: మావెరిక్, క్రరీ అండ్ సైనైడ్ డాక్యుమెంటరీ, రెబల్ మూన్ చిత్రాలు కూడా స్ట్రీమింగ్ కాబోతున్నాయి. అలాగే అమెజాన్ ప్రైమ్ వేధికగా.. డిసెంబర్ 22వ తేదీన డ్రై డే అనే హిందీ సినిమా, సప్తసాగర దాచే ఎల్లో సైడ్ బీ కూడా రిలీజ్ కాబోతున్నాయి. జియో సినిమాలో ది సావనీర్ అనే హాలీవుడ్ చిత్రం డిసెంబర్ 17వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కాబోతుంది. హే కామని అనే హిందీ సినిమా డిసెంబర్ 22వ తేదీన విడుదల కాబోతుంది. ఇక లయన్స్ గేట్ ప్లేలో ఫియర్ ద నైట్ అనే హాలీవుడ్ చిత్రం డిసెంబర్ 22వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కాబోతుంది. అలాగే బుక్ మై షోలో ది మిరాకిల్ అనే హాలీవుడ్ సినిమా డిసెంబర్ 19వ రిలీజ్ కాబోతుంది.

# మిస్సమ్మని మరచిపోలేం




మిస్సమ్మ చిత్రం తెలుగు సినీ చరిత్రలో ఒక మైలురాయిగా చెప్పుకోదగ్గది. మల్టీ స్టారర్ సినిమాల స్వర్ణయుగం అనిపించుకొనే కాలం. నాగిరెడ్డి, చక్రపాణి, ఎల్వీప్రసాద్ వంటి దిగ్గజాల చేతుల్లో సినిమా వర్ధిల్లిన రోజుల్లో వచ్చిన అద్భుత చిత్రరాజం మిస్సమ్మ. ఇది ఒక అద్భుతమైన పూర్తినిడివి హాస్య చిత్రం. ఈ చిత్రంలో తెలుగు చిత్ర పరిశ్రమలోని అతి పెద్ద హీరోలుగా పేరు గాంచిన నందమూరి తారక రామారావు మరియు అక్కినేని నాగేశ్వరరావు నటించారు. ఘన విజయము సాదించిన ఈ చిత్రంలో ముఖ్యపాత్రను పోషించినది మాత్రము మహానటి సావిత్రి.

ఆమె పాత్రకు రాణింపుగా ఎస్వీ రంగారావు, జమున, రేలంగి వెంకటరామయ్య, ఋష్యేంద్రమణి, అల్లు రామలింగయ్య, రమణారెడ్డి, బాలక్రిష్ణ, దొరైస్వామి తదితరులు నటించారు. గుమ్మడి వెంకటేశ్వరరావు కూడా అతిధి పాత్రలో కనిపిస్తారు.

ఈ సినిమాకు పింగళి నాగేంద్రరావు రచించిన మాటలు, పాటలు తెలుగు సినిమా చరిత్రలోనే ఎన్నదగ్గ వాటిలో కొన్ని. ఆయన సాహిత్యమూ, ఎ.ఎం.రాజా, పి.లీల, పి.సుశీల గార్ల గాత్రమాధుర్యమూ కలిసి మిస్సమ్మ సినిమా పాటలను అజరామరం చేసాయి. ఎంతో ప్రజాదరణ పొందిన ఈ పాటలు ఈనాటికీ తెలుగు వారిని అలరిస్తూ ఉన్నాయి. పి.లీల పాడిన కరుణించు మేరిమాత అనేపాట హృాఎదయాలను తాకుతుంది. ఘంటసాల వెంకటేశ్వరరావు గొంతు వినిపించని కొద్ది సూపర్హిట్ తెలుగు సినిమాల్లో ఇది ఒకటి. విప్రనారాయణ, పెళ్ళికానుక కూడా ఈ కోవలోకి వస్తాయి.

## ఇక కథలోనికి వెళ్తే

మిస్ మేరీ ఉద్యోగానికి వెళ్ళే ప్రయత్నంలో అదే ఉద్యోగానికి వెళ్తున్న రామారావును బురిడీ కొట్టించడంతో కథ ప్రారంభం అవుతుంది. అక్కడ మనకు నాయకీ, నాయకులు ఎంత తెలివైన వాళ్ళో, గడుసుపిండాలో తెలుస్తుంది. అలా పరిచయం అయిన వాళ్ళు భార్యా భర్తలుగా ఒకే ఉద్యోగానికి వెళ్ళవలసి వస్తే ఎలా ఉంటుంది.

యాభైయేళ్ళ కిందట ఒక పెళ్ళి కాని అమ్మాయి సరిగా పరిచయమైనా కాని ఒక పరాయి మగవాడికి భార్యగా నెలల తరబడి నటించడానికి సిద్ధపడడం జరిగి ఉండునా? కానీ వాళ్ళిద్దరికీ (ఎన్టీరావు, మిస్ మేరీ లకు) అలా వ్యవహరించక తప్పని పరిస్థితులు ఎదురవుతాయి. వాళ్ళిద్దరూ ఎంత గడుసు వాళ్ళో ప్రేక్షకులకు అంతకు ముందే తెలిసి పోతుంది. కూటికోసం కోటి విద్యలు ప్రదర్శించగలిగే దేవయ్యను ప్రభుత్వం భిక్షాటనను నిషేధించిందని భయపెట్టి ఎన్టీరావు తమ వెంట తీసుకెళతాడు.




ఒక ఊళ్ళో నాయుడు తప్పిపోయిన తమ పెద్ద కూతురు మహాలక్ష్మి పేరుతో ఒక బడి నడువుతుంటాడు. బడికి సెక్రటరీ గానే గాక అందులోనే మాస్టారుగిరీ వెలగబెడుతున్న ఆయన మేనల్లుడు రాజు ఊళ్ళో ఎవరిదో బర్రె తప్పిపోయిందని విని తానో డిటెక్టివుననే భ్రమతో బళ్ళో పిల్లల్ని గాలికొదిలేసి, బర్రెను వెదుకుతూ తనూ గాలికి తిరుగుతూ ఉంటాడు. అదే బళ్ళోని ఇంకో ఉపాధ్యాయుడు పిల్లల్ని శిక్షించడమూ, వాళ్ళచేత ఆయుర్వేద మందులు నూరించడమూ మాత్రమే తెలిసిన వాడు. వాళ్ళిద్దరూ కలిసి స్కూలును ముంచేస్తారని కంగారు పడి నాయుడు భార్యా భర్తలైన ఇద్దరు గ్రాడ్యుయేట్లు కావాలని పేపర్లో ప్రకటించి, మారు పేర్లతో వచ్చిన వీళ్ళిద్దరినీ వాళ్ళిద్దరి స్థానాల్లో చేర్చుకుంటాడు.

తప్పిపోయిన మహాలక్ష్మే మేరీ యేమోననే అనుమానం ఆ డిటెక్టివ్ రాజుకు వస్తుంది. ఇంకోవైపు వీళ్ళిద్దరూ ఊళ్ళో దిగ్గానే నాయుడు కూతురూ-అల్లుడూ అని వరసలు కలిపేస్తాడు. ఈ వరసలు మేరీకి నచ్చక చిరచిరలాడుతూ, తన కోపాన్నంతా ఎన్టీరావు మీద చూపిస్తూంటుంది. గట్టిగా దెబ్బలాడడానికి ఆమెకు కూడా భయమే. ఇంటిదగ్గర ఆమె చదువు కోసం చేసిన అప్పు కొండలా పెరిగి పోయింది. అప్పిచ్చిన డేవిడ్ బాకీ తీర్చొద్దు నన్ను పెళ్ళి చేసుకో అని వేధిస్తున్నాడు. వాడి బాకీ వాడి మొహాన కొట్టి, అటు వాడితోనూ, ఇటు ఎన్టీరావుతోనూ ఒకేసారి తెగతెంపులు చేసుకునే ఉద్దేశంతో ఉన్నట్టు కనబడుతుంది. అయితే నాయుడి చిన్న కూతురు ఎన్టీరావుతో చనువుగా ఉంటుంది. ఆ పిల్లను చేసుకోబోయే రాజుకు ఇది సహజంగానే నచ్చదు. ఒకసారి మేరీ తాము నిజంగా దంపతులం కామనే నిజాన్ని బయట పెట్టబోయే సరికి ఎన్టీరావు



కంగారు పడి ఆమెకు కిరస్తానీ దయ్యం పట్టిందని అంటాడు. అప్పుడు ఆ దయ్యాన్ని బెదిరించడానికి అన్నట్టు గా నాయుడు నువ్వు కాకపోతే మ అల్లుడికి (ఎన్టీరావుకి) పిల్లే దొరకదనుకున్నవా? మా పిల్లనే ఇచ్చి చేస్తాం. అంటాడు. ఈ విషయం దేవయ్య ద్వారా విన్న రాజు కంగారు పడి తర్వాత మెల్లగా ధైర్యం చేసి, మేరీని కలిసి, ఎన్టీరావుకు బదులుగా తనే తన మరదలికి సంగీత పాఠాలు నేర్పడానికి వీలుగా ఆమె సలహా మీదే ఆమె దగ్గర సంగీతం నేర్చుకోబోతాడు.

తప్పిపోయిన మహాలక్ష్మే మిస్ మేరీ యేమోననే అనుమానం తీర్చుకోవడానికి ఒక నాటి అర్ధరాత్రి తన అసిస్టెంటుతో సహా మేరీ వాళ్ళుంటున్న ఇంటికెళ్ళి, ఆమె పడక మీదికి టార్చ్ లైటు వేసి చూస్తాడు రాజు. ఆ వెలుతురుకు మేరీకి మెళకువ రావడం, డిటెక్టివులు పారిపోవడంతో అంతా గందరగోళమవుతుంది. అనుకోని ఈ సంఘటనతో కలవరపడిన మేరీకి కలత నిద్ర పడుతుంది. ఆ కలతనిద్రలో ఒక పీడకల.. ఆ పీడకలలో తనను బలవంతంగా పెళ్ళి చేసుకోబోయిన దుర్మార్గుడిగా డేవిడ్, అతడి బారి నుంచి తనను కాపాడిన వీరుడిగా ఎన్టీరావు కనిపిస్తారు. మెల్లగా రామారావుపై అభిమానం పెంకొనే క్రమంలో ఆమే తప్పిపోయిన నాయుడు గారి పెద్దామ్మాయి మహలక్ష్మి అని తెలుస్తుంది. దాంతో కథ సుఖాంతం అయ్యి రామారావుతో మేరీకి, చిన్నకూతురుతో రాజుకు వివాహం జరిపిస్తారు.

## ఈ సినిమాలో కొన్ని విశేషాలు

సావిత్రికి ఈ సినిమాతో చక్కని అభినేత్రిగా మంచి పేరు వచ్చింది. ఆమె ఇక చిత్ర పరిశ్రమలో తిరిగి చూడ లేదు. మిస్సమ్మ చిత్రము యొతిష్ బెనర్జీ అనే




బెంగాలి రచయిత యొక్క మన్మొయీ గర్ల్స స్కూల్ అనే హాస్య రచన ఆధారంగా చక్రపాణి మరియు పింగళి నాగేంద్రరావులు రచించగా ఎల్వీ ప్రసాదు దర్శకత్వంలో రూపొందిచబడినది. సావిత్రి, ఎన్టీఆర్, ఏఎన్నార్, ఎస్వీఆర్, రేలంగి, అల్లు రామలింగయ్య మొదలైన వారి నటనతో సినిమా పూర్తి వినోదాత్మకంగా రూపొందింది.

ఈ సినిమా కథ నిజానికి ఒక ఫార్సు. అంటే నిజంగా ఎక్కడా జరగడానికి వీలు లేనిది (కనీసం ఆ కాలంలో). అయినా చక్రపాణి కథన సామర్థ్యం ఆ విషయాన్ని అత్యంత సమర్ధవం తంగా మరుగున పరచి ఆ లోపాన్ని ఎవరూ పట్టించుకోనీయకుండా చేసింది. చక్రపాణి ఈ సినిమాను పెద్దలు సైతం చూడవలసిన పిల్లల సినిమా అని ప్రచారం చేయించాడు.

మొదట్లో, మిస్సమ్మ పాత్రకు భానుమతిని నిర్ణయించి కొంత చిత్రాన్ని తీయటంకూడ జరిగినదట. కాని, కొన్ని కారణాల వల్ల ఆపివె య్యటం జరిగినదట. తరువాత సావిత్రి మిస్స మ్మగా చిత్రం తయారు చెయ్యబడినదట. ఈ విషయం హాసం పత్రికలో వ్రాయబడినది.

## చిత్ర సాంకేతికం

సినిమా రిలీజ్ జనవరి 12 -1955

రచన చక్రపాణి

సంగీతం సాలూరి రాజేశ్వరరావు

పాటలు- పింగళి నాగేంద్రరావు

నిర్మాతలు-నాగిరెడ్డి, చక్రపాణి

దర్శకత్వం- ఎల్వీ ప్రసాద్

పాటలు

ఆడువారి మాటలకు అర్థాలే వేరులే, ఔనంటే కాదనిలే కాదంటె ఔననిలే ఏ.ఎం.రాజా

బృాఎందావనమది అందరిది గోవిందుడు అందరివాడేలే పింగళి నాగేంద్రరావు, సాలూరు రాజేశ్వరరావు, పి.సుశీల, ఏ.ఎం.రాజా

రావోయి చందమామ మా వింత గాథ వినుమా ఏ. ఎం. రాజా , పి. లీల

బాలనురా మదనా పి. సుశీల

ధర్మం చెయ్ బాబు, కానీ ధర్మం చెయ్ బాబు రేలంగి

ఈ నవనవాభ్యుదయ ఏ. ఎం. రాజా


కరుణించు మేరి మాత పి. లీల

రాగ సుధారస పి. లీల

తెలుసుకొనవె చెల్లి, అలా నడుచుకొనవె చెల్లీ పి. లీల

# 2024లో మురిపించబోతున్న భామలు





2023 గుడ్ బై చెప్పి 2024 కి వెల్కమ్ చెప్పడానికి భామలంతా రెడీ అయిపోతున్నారు. కోటి ఆశలతో కొత్త ఏడాదికి అడుగు పెట్టడానికి సంసిద్ధంగా ఉన్నారు. అదే ఏడాది వెండి తెరపై తమ అదృాఎష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. తెలుగు సినిమా పాన్ ఇండియా క్రేజ్ ని అందుకున్న నడుమ కొంత మంది భామల డెబ్యూలు అంతే ఆసక్తికరంగా మారాయి. మరి ఆ భామలు ఎవరో చూసేస్తే సరి! యంగ్ టైగర్ ఎన్టీఆర్ కథానాయకుడిగా నటిస్తోన్న 'దేవర' సినిమాతో అతిలోక సుందరి శ్రీదేవి తనయ జాన్వీకపూర్ హీరోయిన్‌గా పరిచయమైంది. మత్సకార నేపథ్యంలో సాగే స్టోరీ. ఇందులో జాన్వీ లంగావోణి కట్టిన పడుచు పిల్ల లుక్ ఇప్పటికే ఆకట్టుకుంటుంది. అమ్మడు స్వచ్ఛమైన పల్లెటూరి వాతావరణంలో పుట్టి పెరిగిన అమ్మాయి [illegible] కనిపించబోతుంది. 'రంగస్థలం'లో సమంత లంగా వోణీ ధరించినట్లే జాన్వీ 'దేవర' కోసం ధరించడం అంతే ఆసక్తిని రెకెత్తిస్తుంది. ఈ సినిమా సెట్స్‌లో ఉండగానే



అమ్మడికి కొత్త అవకాశాలు క్యూ కడుతున్నాయి. స్టార్ హీరోలంతా జాన్వీతో నటించడానికి ఆసక్తి చూపిస్తున్నారు. అలాగే మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా నటిస్తోన్న 'ఆపరేషన్ వాలెంటైన్' సినిమాతో ముంబై బ్యూటీ మానిషీ చిల్లర్ హీరోయిన్‌గా పరిచయమవుతోంది. అమ్మడు ఇప్పటికే సోషల్ మీడియాలో క్రేజీ బ్యూటీగా వెలిగిపోతుంది. "సామ్రాట్ పృాఎథ్వీరాజ్' తో బాలీవుడ్‌లో అడుగు పెట్టిన అమ్మడికిదే తొలి తెలుగు సినిమా. వరుణ్ కెరీర్‌లో మరో ప్రయోగాత్మక చిత్రం. సినిమాపై మంచి అంచనాలు నెలకొన్నాయి. మొదలైన అప్డేట్ తలనొప్పి ఇక మాస్ రాజా రవితేజ్ కథానాయకుడిగా హరీష్ శంకర్ దర్శకత్వంలో ప్రారంభమైన కొత్త సినిమాలో హీరోయిన్ బాలీవుడ్ బ్యూటీ భాగ్యశ్రీని ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. అమ్మడు కెమెరా ముందే తెలుగు కుర్రాళ్ల మనసు దొచేస్తుంది. అందం.. అభినయం..కట్టుబొట్టు అన్ని యువతని ఆకర్షిస్తు న్నారు. హీరోయిన్ ఫీచర్స్ అన్ని భాగ్యలో కనిపిస్తున్నాయి. పెద్ద హీరోయిన్ అవ్వడం ఖాయమంటూ డెబ్యూ కి ముందే గెస్ చేస్తున్నారు. ఇక నోరా ఫటేహి..ఆషికా రంగనాథ్ లాంటి భామలు ఇప్పటికే లాంచ్ అయ్యారు. అయితే వాళ్లిద్దరికీ సరైన ఛాన్సులు ఇప్పుడే దక్కాయి. దీంతో 2024లో ఈ భామలు తెలుగు ఆడియన్స్ ని ఫిదా చేయడం ఖాయం.

ఈ వారం సూర్యచిత్ర కథానాయిక

# ఈ సారి అంతా సీక్రెట్‌గానే



శ్రుతిహాసన్ లవ్ ఎట్ ఫస్ట్ సైట్ ఎవరో తెలిసిందే. అతడే ఇటలీ మ్యూజిషన్ మైఖెల్ కోర్సలే. ఇతగాడితో శ్రుతిహాసన్ ఏ రేంజ్‌లో మునిగి తేలిందో తెలిసిందే. తొలి పరిచయం ..అది స్నేహంగా మారడం.. అటుపై ప్రేమ పుట్టడం...ఆ వ్యవహారంతా తండ్రి కమల్ హాసన్ దృాఎష్టికి వెళ్లడం... పెళ్లి ప్రపోజల్ ..కలిసి అంతా పార్టీలు ఏంజాయ్ చేయడం..కలిసి డిన్నర్‌లు చేయడం ఇలా చాలా తంతగమే జరిగింది. ఇక మెడలో మూడు మూళ్లు వేడయం..ఏడు అడుగులు నడవడమే ఆలస్యం అనుకున్నారు? అతగాడితో ప్రేమలో ఉన్న సమయంలో సినిమాలు సైతం సరిగ్గా చేయని సంగతి తెలిసిందే. అతంగా మైఖెల్ ప్రేమలో మునిగి తేలింది. ఇంతలోనే ఆబంధం వీగిపోయిందంటూ అభిమానుల గుండె పగిలే వార్త బయటకు వచ్చింది. ఆ బంధం ఎందుకు వీగిపోయిందన్నది ఇప్పటికీ మిస్టరీనే. ఈ మనోవేదనతో శ్రుతిహాసన్ కొన్నాళ్లు సోషల్ మీడియాకి దూరమైంది. తిరిగి కెరీర్ పై ఫోకస్ చేసేందుకు మానసికంగానూ మళ్లీ దృాఎడపడింది. ఈ అనుభవంతో మళ్లీ ప్రేమలో పడదనుకున్నారంతా? కానీ మైఖెల్ దూరమైన కొన్నళ్లకే డూడుల్ ఆర్టిస్ట్ శంతనవు హజారికాకు దగ్గరైంది. అయితే ఇతని విషయంలో మాత్రం శ్రుతి మొదటి నుంచి జాగ్రత్తగానే ఉంటుంది. మీడియాకి చిక్కకుండా చూసుకుంటుంది. అవసరమైతే తప్ప అన్ని సందర్భాల్లోనూ మీడియా మందుకు తీసుకురావడం లేదు. వ్యక్తిగత ఫోటోలు షేర్ చేయడం వంటికి కూడా పెద్దగా చోటు చేసుకోవడం లేదు. ఏం చేసినా అన్నింటిని రహస్యంగా దాచేస్తుంది. తొలి ప్రేమ వైఫల్యంతో ఎదుర్కున్న చేదు అనుభవాలు మళ్లీ రిటీప్ కాకుండా చూసుకుంటుంది. వృాఎత్తి పరమైన కెరీర్ పరంగానూ అంతే జాగ్రత్తలు తీసుకుంటుంది. శంతను తోడు ఉన్నాడ కదా? అని సినిమాలు లైట్ తీసుకోలేదు. వృాఎత్తి..వ్యక్తిగత జీవితాన్ని ఎంతో బ్యాలెన్స్ గా ముందుకు తీసుకెళ్తుంది. మరి శంతను హజారికా గురించి కమల్ హాసన్ కి తెలిసో ? లేదో? తెలియాలి సుమీ.

# పొంగల్‌కు తమిళపోరు తప్పేలా లేదు

తెలుగు సినిమాలు బాక్సాఫీస్ వద్ద సందడి చేసేందుకు కీలకమైన పండుగ సంక్రాంతి. అందుకే పెద్ద హీరోలతో పాటు చిన్న హీరోలు కూడా అందరూ ఈ ఫెస్టివల్ కే తమ సినిమాలను విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తుంటారు. ఈ ఏడాది సంక్రాంతికి చిరు, బాలయ్య, అజిత్, దళపతి విజయ్ సినిమాలు పోటీ పడ్డాయి. వచ్చే ఏడాది సంక్రాంతికి తెలుగు సినిమాలే ఏకంగా ఐదు పోటీలో ఉన్నాయి. మహేశ్ బాబు గుంటూరుకారం, నాగార్జున నా సామి రంగా, రవితేజ ఈగల్, వెంకటేశ్ సైంధవ్, తేజ సజ్జా హనుమాన్ మూవీలు సంక్రాంతి బరిలో పోటీ పడుతున్నాయి. ఈ సినిమాలన్నీ ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్ తో కావాల్సినంత బజ్ క్రియేట్ చేస్తున్నాయి. ఇక్కడి దాకా అంతా బాగానే ఉంది కానీ, ఈ చిత్రాలకు థియేటర్లు కేటాయించడంలోనే సమస్య ఎదురైంది. ఎక్స్ప్రెషన్స్ బయటకు ఈ సినిమాల కోసం థియేటర్లు మాట్లాడుకున్నామని, అగ్రిమెంట్లు కూడా చేసేసుకున్నామని మేకర్స్ చెబుతున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితి బిగ్ బాస్ లో నాగార్జున అన్నట్లు ఉల్టా పల్టాగా ఉందట.




మహేశ్ బాబు, వెంకటేశ్ సినిమాల చిత్రయూనిట్ లు మాత్రమే థియేటర్ల విషయంలో పక్కా ప్రణాళికతో ఉన్నారట. ఆ రెండు చిత్రబృందాలకు మూవీ బయ్యర్లు కూడ సహకరిస్తున్నారట. మరోవైపు, నాగార్జున నా సామి రంగా మేకర్స్ మూవీ రిలీజ్ డేట్ ను ఇంకా ప్రకటించలేదు. కాబట్టి ఈ సినిమా థియేటర్ల విషయం తేలాల్సి ఉంది. తేజ హనుమాన్, రవితేజ ఈగల్ మేకర్స్ కూడా తమకు సరిపడా థియేటర్లు ఉన్నాయని చెబుతున్నాట్లు తెలుస్తోంది. వాటితోనే అడ్జస్ట్ అవుతామని అంటున్నారట. సంక్రాంతి బరిలో దిగనున్న తెలుగు సినిమాల పరిస్థితి ఇది. హీరో చిన్నోడు.. తేజ కౌంటర్ అయితే సంక్రాంతి రేసులో ఈ ఐదు సినిమాలు కాకుండా మరో మూడు డబ్బింగ్ సినిమాలు ఉన్నాయి. అవి కూడా చిన్నహీరోలవి కాదు.. టాలీవుడ్‌లో మంచి మార్కెట్ ఉన్న హీరోలవే.. తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ లాల్ సలామ్, ధనుశ్ నటించిన కెప్టెన్ మిల్లర్, శివకార్తికేయన్ అయలన్ మూవీలు కూడా సంక్రాంతి రోజుల్లోనే విడుదలవుతున్నాయి. అయితే ఈ మూడు సినిమాలకు తెలుగు డిస్ట్రిబ్యూటర్లెవరో ఇప్పుడిప్పుడే చెప్పలేం. కానీ పెద్ద సినిమాలు కనుక ఎవరో ఒకరు కొనేసి ఎన్నో కొన్ని స్క్రీన్లలో వేస్తారు. మరి వీటికి థియేటర్లు ఎలా సెట్ చేస్తారనేది అసలు ప్రశ్న.. ఆ విషయంలో మేకర్స్ రిస్క్ చేస్తున్నారా? మామూలుగా ఏటా సంక్రాంతికి నాలుగు సినిమాలు విడుదలైనా పెద్దగా థియేటర్ల సమస్య వచ్చేది కాదు. తెలుగు చిత్రాలకు సరిపడా స్క్రీన్లు లభించేవి. కానీ ఈసారి మాత్రం ఒకేసారి ఎనిమిది సినిమాలకు థియేటర్లు కేటాయించాల్సిన పరిస్థితి. ఇప్పటికైతే ఎవరూ తగ్గడం లేదు. ఒకవేళ నిజంగానే ఆ సినిమాలన్నీ అనుకున్న సమయానికే రావాలని చూస్తే థియేటర్లు సర్దుబాటు చేయడం సినీ ప్రముఖులకు పెద్ద తలనొప్పిగా మారుతుంది. అలా అని తమిళనాడులోలాగా డబ్బింగ్ చిత్రాలు తర్వాత రిలీజ్ చేసుకోమని అడగుదామంటే.. ఓటీటీ సంస్థలు ఒప్పుకోవు. మొత్తానికి పెద్ద సమస్య వచ్చే పడింది. మరేం జరుగుతుందో చూడాలి.

## 2023.. బ్యాక్ టూ బ్యాక్ రీమేక్‌లు



ఈ ఏడాది రీమేక్ సినిమాలు టాలీవుడ్ కి ఏమాత్రం కలిసి రాలేదు. స్టార్ హీరోలు రీమేక్ ల జోలికి వెళ్లి బాక్స్ ఆఫీస్ వద్ద బోల్తా కొడితే యువ హీరోలు మాత్రం ఫ్రెష్ కంటెంట్ తో మంచి సక్సెస్ అందుకున్నారు. అంతేకాదు ఈ ఏడాది చిన్న సినిమాలకే ఎక్కువ సక్సెస్ రేట్ ఉంది. చాలామంది స్టార్ హీరోలు రిమేక్ జోలికి వెళ్లి డిజాస్టర్స్ అందుకున్నారు. ఇంతకీ ఆ స్టార్ హీరోలు ఎవరు? ఆ రీమేక్ సినిమాలు ఏంటి? అనే వివరాల్లోకి వెళితే.. బుట్టబొమ్మ : కోలీవుడ్ హీరో అర్జున్ దాస్, అనికా సురేంద్రన్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన ఈ చిత్రం 2020లో మలయాళం లో హిట్ అయిన 'కప్పెలా' అనే సినిమాకి రీమేక్ గా వచ్చింది. సితార నిర్మాత నాగ వంశీ, త్రివిక్రమ్ భార్య సాయి సౌజన్య కలిసి నిర్మించిన ఈ సినిమా రిలీజ్ కి ముందు మంచి బజ్ క్రియేట్ చేసుకున్నా థియేటర్స్ లో ఆకట్టుకోలేక డిజాస్టర్ గా నిలిచింది. సుధీర్ బాబు హీరోగా నటించిన హంట్ సినిమా పృథ్వీరాజ్ సుకుమార్ నటించిన 'ముంబై పోలీస్' అనే మలయాళ సినిమాకి రిమేక్. మంచి కాన్సెప్ట్ ఉన్నప్పటికీ ప్రజెంటేషన్ సరిగ్గా లేకపోవడంతో సుధీర్ బాబు కెరీర్ లోనే బిగ్గెస్ట్ డిజాస్టర్ గా మిగిలింది. ఎక్స్ప్రెషన్స్ రవితేజ ఫస్ట్ టైం నెగిటివ్ షేడ్స్ లో నటించిన సినిమా రావణాసుర. 'విన్సీ డా' అనే బెంగాలీ మూవీకి రీమేక్ గా తెరకెక్కించారు. కాకపోతే సినిమాలో మెయిన్ పాయింట్ మాత్రమే తీసుకుని రెగ్యులర్ కమర్షియల్ ఫార్మాట్లో సుధీర్ వర్మ ఈ సినిమాని తీశాడు. అలా తీయడంతో స్టోరీ, స్క్రీన్ ప్లే బాలేకపోవడంతో కమర్షియల్ గా సక్సెస్ అందుకోలేకపోయింది. చాలా గ్యాప్ తర్వాత క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీ తెరకెక్కించిన రంగమార్తాండ సినిమా ఎమోషనల్ డ్రామాగా రూపొందింది. హీరో చిన్నోడు.. తేజ కౌంటర్ ప్రకాష్ రాజ్, బ్రహ్మానందం, రమ్యకృష్ణ, రాహుల్ సిప్లిగంజ్, శివాని రాజశేఖర్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ మూవీ 'నట సామ్రాట్' అనే మరాఠి మూవీకి రీమేక్ గా వచ్చింది. కథ, కథనం, నటీనటుల పర్ఫామెన్స్, మేకింగ్ అన్ని ఆకట్టుకున్నప్పటికీ కమర్షియల్ గా వర్కౌట్ కాలేదు. పవన్ కళ్యాణ్, సాయి తేజ్ కలయికలలో మెగా మల్టీ స్టారర్ గా రూపొందిన బ్రో చిత్రం సముద్ర ఖని నటిస్తూ డైరెక్ట్ చేసిన కోలీవుడ్ మూవీ 'వినోదయ సీతం' కి రీమేక్. తమిళంలో మంచి విజయం సాధించిన ఈ చిత్రాన్ని 'బ్రో' అనే పేరుతో సముద్రఖని రీమేక్ చేశారు. త్రివిక్రమ్ ఒరిజినల్ వెర్షన్లో కొన్ని మార్పులు చేయడంతో థియేటర్స్ లో సక్సెస్ కాలేకపోయింది. భోళాశంకర్.. ఈ ఏడాది ఆరంభంలో 'వాల్తేరు వీరయ్య' తో భారీ సక్సెస్ అందుకున్న చిరంజీవి 'బోలా శంకర్' తో భారీ ఫ్లాప్ ఎదుర్కొన్నారు. మెహర్ రమేష్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం తమిళంలో అజిత్ నటించిన సూపర్ హిట్ మూవీ 'వేదాళం' కి రీమేక్ గా వచ్చింది. ఈ రిమేక్ ని హ్యాండిల్ చేయడంలో మెహర్ రమేష్ పూర్తిగా విఫలమవడంతో మెగాస్టార్ కెరియర్ లోనే డిజాస్టర్ గా నిలిచింది.

సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 22 డిసెంబర్ 2023

# కొరటాల దేవర అప్‌డేట్ తలనొప్పి


స్టార్ హీరోలతో సినిమాలు చేసే దర్శకులకు, నిర్మాణ సంస్థలకు సోషల్ మీడియాలో ఏదో ఒక సమయలో తలనొప్పి తప్పడం లేదు. ప్రభాస్ తో సినిమాలు చేసిన యూవీ మేకర్స్ వారిని అభిమానులు అప్డేట్ ఇవ్వడం లేదు అంటూ ఏ స్థాయిలో ట్రోల్స్ చేశారో చూశాం. ఏకంగా యూవీ క్రియేషన్స్‌ను బ్యాన్ చేయాలి అంటూ సోషల్ మీడియా ద్వారా ట్రెండ్ చేసిన దాఖలాలు కూడా ఉన్నాయి.

ఇప్పుడు దేవర సినిమా మేకర్స్ కూడా అదే సమస్యను ఎదుర్కొంటున్నారు. దేవర షూటింగ్ ప్రారంభం అయిన సమయంలోనే అప్డేట్ అంటూ ఫ్యాన్స్ ఆందోళన చేశారు. దాంతో ఎన్టీఆర్ స్వయంగా ఒక సినిమా వేడుకలో పదే పదే అప్డేట్ అంటే ఎలా.. ఏదైనా అప్డేట్ ఉంటే కచ్చితంగా మా ఇంట్లో వారికంటే ముందు మీకే చూపిస్తాము అన్నాడు.

మధ్యలో సినిమా రెండు పార్ట్ లుగా రాబోతుందని ప్రకటన రావడంతో పాటు, ఎన్టీఆర్ కొత్త పోస్టర్, జాన్వీ కపూర్ ఇలా కొన్ని పోస్టర్ లను విడుదల చేయడం జరిగింది. అయితే గడచిన కొన్ని వారాలుగా దేవర అప్డేట్స్ ఏమీ లేకపోవడంతో ఎన్టీఆర్ అభిమానులు సోషల్ మీడియా ద్వారా మళ్లీ అప్డేట్ అంటూ ట్రెండ్ చేయడం మొదలు పెట్టారు.

అనే హ్యాష్ ట్యాగ్ ను ఎక్స్ లో ఎన్టీఆర్ అభిమానులు తెగ ట్రెండ్ చేస్తున్నారు. వారాలుగా ఎదురు చూస్తున్నా కూడా ఎలాంటి అప్డేట్ ఇవ్వడం లేదు అంటూ దర్శకుడు కొరటాల శివ పై కొందరు తీవ్రమైన విమర్శలు చేస్తూ ఎక్స్‌లో పోస్ట్ లు పెడుతూ ఉన్నారు. మొత్తానికి దేవర అప్డేట్ కావాలంటూ చాలా మంది డిమాండ్ చేస్తున్నారు.

దేవర సినిమా ఎలాగూ వచ్చే ఏడాది ఏప్రిల్‌లో సమ్మర్ కానుకగా విడుదల అవ్వబోతుంది. కనుక టీజర్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు. సినిమా విడుదలకు ఎక్కువ సమయం లేదు. కనుక టీజర్ ను విడుదల చేసి ఫిబ్రవరి నుంచి ఒకొక్క పాట చొప్పున వదిలితే బాగుంటుంది అనేది ఫ్యాన్స్ అభిప్రాయం. క్రిస్మస్ కానుకగా లేదంటే కొత్త సంవత్సరం కానుకగా దేవర టీజర్ విడుదల చేయాల్సిందే అంటూ చాలా మంది ఫ్యాన్స్ పట్టుబడుతున్నారు. కానీ మేకర్స్ నుంచి ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేదు. గతంలో మాదిరిగా ఎన్టీఆర్ మళ్లీ సీరియస్ అయ్యేంతగా ఫ్యాన్స్ హ్యాష్ ట్యాగ్ నెగిటివ్ ట్రెండ్ చేస్తారేమో చూడాలి.






# లక్కీ ఛాన్స్ పోయినట్లే?

సౌత్‌లో స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ గా తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ ని సొంతం చేసుకున్న టాలెంటెడ్ మ్యూజిషియాన్ థమన్. ఎన్నో కమర్షియల్ సినిమాల సక్సెస్ లో భాగమైన థమన్ నుంచి గత కొంతకాలం నుంచి స్ట్రాంగ్ గా ఇంపాక్ట్ క్రియేట్ చేసే సాంగ్స్, మ్యూజిక్ రావడం లేదనే మాట వినిపిస్తోంది. గతంలో థమన్ మీద ఎక్కడో బీట్స్ ని కాపీ చేసేసి వాడేస్తూ ఉంటాడనే విమర్శలు ఉన్న వాటికీ గట్టిగా సమాధానం చెబుతూ వచ్చేవాడు. తన సంగీతంతోనే అన్నింటికి సమాధానాలు చెబుతూ స్టార్ హీరోలని మెప్పించి అవకాశాలు సొంతం చేసుకుంటూ వచ్చాడు. అయితే ఈ మధ్య అతని మ్యూజిక్ మరీ బ్యాడ్ గా ఉంటుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. తాజాగా గుంటూరు కారం సినిమా నుంచి వచ్చిన రెండు సాంగ్స్ అంత ఇంప్రెసివ్ గా లేవు. అలాగే స్కంద మ్యూజిక్ మీద కూడా విమర్శలు వచ్చాయి. చేతినిండా అవకాశాలు అయితే ఉన్నాయి. కాని ఈ ఏడాది థమన్ నుంచి ట్రెండ్ అయ్యే సాంగ్ ఒక్కటి కూడా రాలేదు. సోసోగానే అన్ని సాంగ్స్ ఉన్నాయి. సినిమాలకి కూడా సాంగ్స్ తో పెద్దగా కలిసొచ్చింది ఏమీ లేదు. ఈ నేపథ్యంలో ఇప్పుడు మంచి అవకాశాన్ని మిస్ చేసుకునే పరిస్థితి వస్తోందనే మాట వినిపిస్తోంది. ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న రాజా డీలాక్స్ సినిమాకి థమన్ ని మ్యూజిక్ డైరెక్టర్ గా తీసుకోవాలని మారుతి అనుకున్నారంట. రాధేశ్యామ్ సినిమా బ్యాగ్రౌండ్ స్కోర్ థమన్ అందించారు. దానికి ఇంప్రెస్ అయిన ప్రభాస్ నెక్ట్స్ సినిమా ఛాన్స్ ఇస్తానని మాట ఇచ్చారంట. అయితే గుంటూరు కారం సినిమా సాంగ్స్ పై మహేష్ ఫ్యాన్స్ పెదవి విరుస్తున్నారు. దీంతో డార్లింగ్ ఫ్యాన్స్ కూడా థమన్ సంగీతం వద్దని రిక్వెస్ట్ చేస్తున్నారంట. ఈ తరహా సాంగ్స్, మ్యూజిక్ ఉంటే సినిమాపై ఇంపాక్ట్ పడుతుందని వద్దంటున్నారంట. మారుతి కూడా మ్యూజిక్ విషయంలో పునరాలోచనలో పడ్డాడనే మాట వినిపిస్తోంది. థమన్ కాకుండా ప్రత్యామ్నాయం వెతుకుతున్నారనే ప్రచారం ఇండస్ట్రీ వర్గాలలో నడుస్తోంది.




# త్రివిక్రమ్‌ని బ్యాన్ చేయండి చూద్దాం

సంతోషం వార పత్రిక అధినేత..నిర్మాత సురేష్ కొండేటిని బ్యాన్ చేసినట్లు ఇటీవల వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. వాటిని సురేష్ ఖండిచడం జరిగింది. తనపై కావాలనే ఇలా తప్పుడు ప్రచారం చేస్తున్నా రని..తనని ఎవరూ బ్యాన్ చేయలేదని...ప్రస్తుతం తీర్ధ యాత్రల్లో ఉన్నానని...31 ఏళ్లగా జర్నలిస్ట్ గా ఉన్నానని త్వరలోనే తిరిగొస్తానని వివరణ ఇచ్చారు. గోవాలో ఆయన నిర్వహించిన అవార్డుల వేడుక కార్యక్రమంలో తలెత్తిన సమస్యలు.. సెలబ్రిటీల్నీ ఇరకాటంలో పెట్టే ప్రశ్నలతో ఇబ్బంది పెడుతున్నారు అన్న కారణంగానే బ్యాన్ చేస్తున్నట్లు ప్రచారం సాగింది.


తాజాగా ఈ ప్రచారానికి ప్రతి స్పందనగా పూనమ్ కౌర్ ఓ స్టేటస్ పోస్ట్ చేసింది అని ఒక స్క్రీన్ షాట్ సోషల్ మీడియా లో వైరల్ అవ్వుతుంది . 'సంతోషం' సురేష్ ని నిషేధించడం సులభం. త్రివిక్రమ్ శ్రీనివాస్ని నిషేధించండి. శక్తి లేని వారిపై ఇలాంటి చర్యలు తీసుకోవడం కాదు.. అలాంటి బలమైన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి అంటూ డిమాండ్ వ్యక్తం చేసే ప్రయత్నం కనిపించింది. దీంతో పూనమ్ పోస్ట్ నెట్టింట హాట్ టాపిక్ గా మారింది.

ఇక పూనమ్ కౌర్-త్రివిక్రమ మధ్య చాలా కాలంగా వివాదం నడుస్తోన్న సంగతి తెలిసిందే. త్రివిక్రమ్ ను ఉద్దేశించి పూనమ్ చాలా సందర్భాల్లో సంచలన ఆరోపణలు చేసారు. నెట్టింట వాటిపై వాడి వేడి చర్చ సాగింది. ఈ వివాదం ఏపీ రాజకీయాల్లో సైతం హాట్ టాపిక్‌గా మారింది. పవన్ వ్యతిరేక వర్గం పూనమ్‌ని తెరపైకి తీసుకొచ్చి లేనిపోని ఆరోపణలు చేయిస్తున్నారని మండిపడ్డారు. ఆ సమయంలో పూనమ్ కూడా అంతే ధీటుగా స్పందించింది. నొప్పి దెబ్బ తగిలిన వారికే తెలుస్తుందని...గాయం లేకుండా నొప్పి అని నటించే వారిని సమాజం నమ్మదని వ్యాఖ్యానించింది. ఇక పూనమ్ కౌర్ చాలా కాలంగా హైదరాబాద్ లోనే ఉంటుంది. సినిమాల్లో అవకాశాలు లేకపోయినా ఇక్కడే స్థిరపడినట్లు తెలుస్తోంది. ఇటీవలే తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో ఆమె ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# మలైకా.. మజాకా..

హీరోయిన్లు అంటే తెరపై అందంగా కనిపించడమే కాదు..అంతకు మించి గొప్ప మనసు ఉంటుందని ఎంత మందికి తెలుసు? అవును ఈ సన్నివేశం చూసిన తర్వాత తప్పకుండా అంతా ఈమాటే అంటారు. ఐటం భామగా పాపులర్ అయిన మలైకా అరోరా మనసు ఎంత గొప్పదో చెప్పడానికి ఈ ఒక్క సన్నివేశం చాలదా? హీరోయిన్లు అంటే ముఖానికి మ్యాకప్ వేసుకుని తిరిగే వాళ్లే కాదు...ఇలా సమయం వచ్చినప్పుడు మంచి హ్యాఎదయాన్ని చాటుకుంటారని ప్రూవ్ చేసింది. వివరాల్లోకి వెళ్తే మలైకా అలా రోడ్ మీద నడుచుకుంటూ వెళ్తుంది. ఆమెని చూసిన ఓ చూసిన ఓ ఫిజికల్ ఛాలెజెండ్ పర్సన్ ఆమెతో సెల్ఫీ దిగాలని ఆశపడ్డాడు.దీంతో అటు గా వస్తున్న మలైకా దగ్గరగా తనకు దేవుడిచ్చిన బలంతోనూ అతి కష్టం మీద నడుచుకుంటూ వెళ్లాడు. దాన్ని గమనించిన మలైకా అతన్ని స్వాగతించి దగ్గరకు తీసుకుంది. ఆ సమయంలో ఆ యువకుడు మలైకా నడుం మీద సపోర్ట్ కోసం చేయివేసాడు. మలైకా ఇంచు కూడా కదల్లేదు. ఆ సమయంలోయువకుడి మీద కోపపడటం కానీ..చిరాకు పడడటం కానీ ఏదీ చేయలేదు. నవ్వుతూ అతనితో కలిసి కెమెరా వైపు చూసి ఫోజులిచ్చారు. అప్డేట్ తలనొప్పి ఇది చూసిన నెటి జనులు మలైకా మనసు ఎంత గొప్పది? అంటూ పొగిడేస్తున్నారు. నిజమే ఆసన్నివేశం చూసిన తర్వాత మలైకా మీద అభిప్రాయం అంతా ఎంతో పాజిటివ్ గా మారిపోతుంది. గ్రేట్ మలైకా అనకుండా ఉండలేం. కొంతమంది అయితే ఫిజికల్ ఛాలెంజ్డ్ పర్సన్స్ చూసి దూరంగా జరుగుతారు. ఫోటోలు ఇచ్చినా డిస్టెన్స్ మెయింటెన్ చేస్తుంటారు. కానీ మలైకా ఆటైపు కాదు. దగ్గరకు తీసుకుని ప్రేమని చాటే ప్రయత్నం చేసింది. అలా ఫోటో దిగే సరికి ఆ యువకుడి కళ్లలో పట్టలేని ఆనందం కనిపించింది.

– గుండెకి ఈసీజీ తీస్తున్నట్లు ఆఫోజేంటి? సరిగ్గా ఇదే క్వాలిటీ టాలీవుడ్ డైరెక్టర్లలో పూరి జగన్నాధ్ కి ఉంది. ముంబైలో ఆయన్ని ఎవరు గుర్తించి షేక్ హ్యాండ్ ఇచ్చినా ఈయనా ఎంతో సంతోషంగా చేయి అందిస్తాడు. తనమన అదే బేధం లేని దర్శకుడు. జిందగీలో జీవితాన్ని చాలా కూల్ గా..లైట్ గా తీసుకునే దర్శకుడీయన.



# యానిమాల్ తెచ్చిన తంటా





రణబీర్ కపూర్ నటించిన యానిమల్ ఇటీవల విడుదలై సంచలన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ సినిమా ఇప్పటికే 800కోట్ల మేర వసూలు చేసిందని ట్రేడ్ చెబుతోంది. అయితే ఈ విజయాన్ని మించి ఈ సినిమా తీవ్ర విమర్శల్ని ఎదుర్కొంది. ఇందులో పెచ్చు మీరిన హింస, రక్తపాతం, స్త్రీవిద్వేషం, విషపూరిత పురుషత్వం అంటూ చాలా వివాదాలు చెలరేగాయి. అయితే ఇన్ని విమర్శలు ప్రజల నుంచి ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది? యానిమల్ లో ఇలాంటి వాటికి కట్ చెప్పడంలో సీబీఎఫ్సి ఎందుకు విఫలమైంది? అన్నది ప్రశ్నగా మారింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిలింసర్టిఫికేషన్ వైపు అన్ని వేళ్లు చూపిస్తున్నాయి. అక్కడ లంచగొండులు లంచం తీసుకుని ఎలాంటి సర్టిఫికేట్ అయినా ఇచ్చేస్తారా? అన్న డౌట్లు కూడా వ్యక్తమయ్యాయి. నిజానికి యానిమల్ చిత్రానికి కేవలం నాలుగైదు కట్స్ చెప్పి 'ఎ' సర్టిఫికెట్ ఇచ్చారు. కానీ ఇందులో ప్రజలకు అభ్యంతరకరంగా ఉండే ఏ ఒక్క సన్నివేశంపైనా సీబీఎఫ్సి ప్రభావం లేదని కూడా ఇప్పుడు గుసగుసలు వినిపిస్తున్నాయి. హిందీ వెర్షన్ కి సర్టిఫికెట్ ఇచ్చేందుకు సీబీఎఫ్సికి తాను 6.5 లక్షలు చెల్లించాల్సొచ్చిందని విశాల్ మీడియా ఎదుట ఆరోపించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఈ భోగోతంపై సీరియస్ గా విచారణ సాగింది. సమాచార ప్రసారాల మంత్రిత్వ శాఖ దీనికోసం అధికారులను పంపించింది. సీబీఎఫ్ సి అవినీతిపై విచారణ సాగింది. దీనిపై విచారణ అనంతరం ఒక సీబీఎఫ్సి అధికారి స్వచ్ఛందంగా పదవి నుంచి వైదొలిగాడు. ఆ స్థానంలో మరో అధికారి వచ్చి చేరారు. ఇక కేంద్రం పంపిన అధికారుల విచారణ ఇక్కడితో ఆగలేదు. మునుముందు సెన్సార్ షిప్ చేయనున్న సినిమాల విషయంలో అవినీతి జరిగితే ఉపేక్షించేందుకు సిద్ధంగా లేరని తెలిసింది. ఇక యానిమల్ విషయంలో తలెత్తిన వివాదాలతో సీబీఎఫ్సి అధికారులు సైతం ఇప్పుడు ఎంతో జాగ్రత్తగా ఉండాల్సిన పరిస్థితి ఉంది.


# బాలీవుడ్‌కే దడ పుట్టిస్తున్న టాలీవుడ్

టాలీవుడ్ ని చూస్తే బాలీవుడ్ కే దడవుడుతుంది. అవును ! దడవుట్టదా మరి? ఒక దర్శకుడు తెలుగు సినిమాకి ఆస్కార్ తెచ్చాడు. మరో దర్శకుడు 1000 కోట్లు తెచ్చే హిందీ సినిమానే అక్కడకెళ్లి డైరెక్ట్ చేసాడు. పాన్ ఇండియాలో రిలీజ్ అయిన ఎన్నో తెలుగు సినిమాలు బాలీవుడ్ ని సైతం వసూళ్లతో షేక్ చేసాయి. ఇది చాలదా? టాలీవుడ్ రేంజ్ చెప్పడానికి. మనోళ్ల ప్రతిభావంతులని ప్రూవ్ చేయడానికి.

బాలీవుడ్ హీరోలే రాజమౌళి...సందీప్ వంగ..సుకుమార్ లాంటి టాప్ డైరెక్టర్లతో కలిసి పనిచేయడానికి రెడీగా ఉన్నారు. ప్రభాస్..ఎన్టీఆర్..రామ్ చరణ్..బన్నీ లాంటి స్టార్లకు బాలీవుడ్ నుంచి గ్రాండ్ గా వెల్కమ్ అందుతోంది. రండి మా పరిశ్రమకొచ్చి హిందీ సినిమాలు చేయండి. ఎన్నికోట్లు అయినా పారితోషికంగా ఇస్తామంటూ బడా నిర్మాణ సంస్థలెన్నో క్యూలో ఉన్నాయి. అందుకే కదా యంగ్ టైగర్ ఎన్టీఆర్ 'వార్-2' లో భాగమయ్యాడు.

స్టార్ హీరో హృాఎతిక్ రోషన్ తో తలపడుతున్నాడు? ఇది చాలదా? బాలీవుడ్ గుండెల్లో రైళ్లు పరిగెట్టించాం అని చెప్పడానికి. బాలీవుడ్ హీరోలంతా తెలుగు సినిమావైపు తొంగి చూస్తున్న తరుణం ఇది. అమీర్ ఖాన్..సల్మాన్ ఖాన్.. షారుక్ ఖాన్ లాంటి స్టార్ హీరోలు తెలుగు దర్శకులతో పనిచేయడానికి సిద్దంగా ఉన్నారు. ఇన్నాళ్లు టాలీవుడ్ అంటే చిన్న చూపుగా చూసిన ఎంతో మంది ఉద్దండులంతా ఇప్పుడు టాలీవుడ్ వైపు చూస్తున్నారు.

ప్రశాంత్ నీల్.. నాగ్ అశ్విన్..చందు మొండేటి..లోకేష్ కనగరాజ్ లాంటి సౌత్ మేకర్లకు బాలీవుడ్ లోనూ మంచి క్రేజ్ ఉంది. వారి గత చిత్రాలు బాలీవుడ్ లో మంచి వసూళ్లు సాధించడంతో భవిష్యత్ అగ్ర దర్శకులు వీళ్లే అని ఓ సంకేతం పాస్ చేసారు. ఇలాంటి వారితో మరిన్ని వండర్స్ క్రియేట్ చేయడానికి ఆస్కారం ఉందని టాలీవుడ్ సహా బాలీవుడ్ గట్టిగా విశ్వశిస్తుంది. ఆ నయా దర్శకులపై కళ్లు మూసుకుని ఎన్ని కోట్లు అయినా ఖర్చు చేయొచ్చని పరిశ్రమలు భావిస్తున్నాయి.












ఈగల్

ఫొటోలుః హర్షవర్ధన్

www.suryaa.com cinema@suryaa.com

సినిమా ప్రత్యేక అనుబంధం

సూర్య చిత్ర

ENTERTAINMENT UNLIMITED




ఖుషికపూర్